

దేశభక్తికి ప్రతిరూపం లాల్ బహుదూర్ శాస్త్రి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

నిరాడంబరత, దేశభక్తి, ప్రజా సేవలకు ప్రతిరూపం లాల్ బహదూర్ శాస్త్రి అని న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడారు. చిన్నతనం నుంచి నిజాయితీపరుడుగా, నిర్భయంగా, నిస్వార్థపరుడుగా ఆయన జీవించారని, స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. నెహ్రూ ప్రధానిగా ఉండగా రైల్వే శాఖ మంత్రిగా శాస్త్రి పని చేశారని, అప్పుడు రైల్వే ప్రమాదం జరిగితే రైల్వే మంత్రి పదవికి రాజీనామా చేశారని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల్లేని రైల్వే కార్మికులు

- అధిక పనిభారంతో సతమతం
- కష్టంగా మారిన కుటుంబ పోషణ

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా పని చేస్తున్న రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. కనీస వేతనాలు కూడా అందుకోలేక పెరుగుతున్న ధరలతో అప్పులు చేస్తూ కుటుంబాలను పోషించుకునే దుస్థితిలో ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరుతో పర్మినెంట్ ఉద్యోగుల మాదిరిగానే కాంట్రాక్టు కార్మికుల సంఖ్యను కుధిస్తూ ఉపాధిని దూరం చేస్తుంది. దీంతో ఉన్నవారిపైనే తీవ్ర పని భారం పెరుగుతోంది. కాకినాడ పోర్ట్ స్టేషన్ పరిధిలో రైలు పెట్టెలు శుభ్రం చేసే వాళ్లు, అప్పర్ గేర్ కార్మికులు, ట్రైన్ లైటింగ్ రిపేర్ చేసే కార్మికులు, ఎసి రైలు పెట్టెలో బెడ్స్ మార్పు చేసేవాళ్ల, రన్నింగ్ రూమ్స్‌లో వంట పని చేసేవాళ్లు, రైల్వే బెడ్స్‌పై క్లాత్‌లు ఉతికేవాళ్లు, బయో టాయిలెట్స్ శుభ్రం చేసే వాళ్లు ఇలా వివిధ విభాగాల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా సుమారు 300 మంది, రాష్ట్ర వ్యాప్తంగా 28 వేల మంది పని చేస్తున్నారు.

ఏళ్ల తరబడి పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను కేంద్ర ప్రభుత్వం పర్మనెంట్ చేయడం లేదు. ఏటా రూ.కోట్లలో రైల్వే సంస్థకు ఆదాయాన్ని తెచ్చిపెట్టటంలో వీరి పాత్ర ఎక్కువ. అయినా సౌకర్యాలు, వేతనాలు ఎక్కువగా ఇవ్వాలనే కారణంగా వీరి శ్రమను దోచుకుంటున్నారు. కనీసం సాధారణ సెలవులు కూడా అమలు కావడం లేదు. నిరంతరం పని చేయాల్సిందే. ఒక వేళ ఏదైనా అనారోగ్యంతో బాధ పడుతున్నా, తప్పనిసరి పరిస్థితుల్లో పనికి రాకపోయినా కాంట్రాక్టర్ల వేధింపులకు గురి అవుతున్నారు. పబ్లిక్ హాలిడే రోజున డ్యూటీ చేస్తే కనీసం డబల్ జీతం అయినా ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. రెండేళ్లకు ఒకసారి కాంట్రాక్టర్ మారుతున్నప్పుడల్లా కొత్త కాంట్రాక్టర్ కార్మికుల్లో కొందరిని తగ్గించి కొంతమందినే పనిలోకి పెట్టుకుంటున్నారు. దీంతో ఉన్న వారిపైనే పని భారం ఎక్కువవుతుండగా అనేకమంది ఉపాధిని కోల్పోతున్నారు. గతంలో ట్రైన్ పెట్టెలు శుభ్రం చేసే పనిలో 150 మంది ఉండేవారు. ఇప్పుడు 90 మంది మాత్రమే పని చేస్తున్నారు. తమను రెగ్యులర్ చేసి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, రెగ్యులర్ అయ్యే వరకూ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కార్మికుల కోరుతున్నారు.

కనీస వేతనాలు నిల్

కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న విధానాల కారణంగా రోజురోజుకీ నిత్యవసరాలు వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పప్పులు, నూనెలు గ్యాస్, పెట్రోల్ ధరలు ఆకాశాన్నంటాయి. ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. కానీ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు మాత్రం అరకొరగానే ఇస్తున్నారు.కాంట్రాక్టర్స్ ఎవరూ కార్మిక చట్టాలను వేటినీ అమలు పరచకుండా సకాలంలో జీతాలు చెల్లించడం లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనంగా రూ. 26 వేల వేతనం ఇవ్వాలని కోరుతున్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

కార్మికులందరికీ ప్రతీనెలా పే సిప్పులు ఇవ్వాలని చట్టంలో ఉన్నా ఎవరికి ఇవ్వడం లేదు. పే సిప్పులు ఇవ్వకపోవడంతో సెలవులు ఎన్ని, బేసిక్, డిఎ ఎంత అనే వివరాలు తెలియడం లేదు. పిఎఫ్ సొమ్ము ఎంత కటింగ్ అవుతున్నదనే సమాచారం తెలియకుండా కాంట్రాక్టర్లు గోప్యంగా ఉంచుతున్నారు. చట్టం ప్రకారం పిఎఫ్ సొమ్ము ఎప్పటికప్పుడు ఖాతాలలో జమ చేయాల్సి వున్నా కార్మికులకు తెలియనివ్వడం లేదు.



పనిభారం తగ్గించాలి, కనీస వేతనాలివ్వాలి

ఇటీవల కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించాము. కాంట్రాక్టు కార్మికులపై పెరుగుతున్న పని భారం తగ్గించాలి. కాంట్రాక్టర్ మారిన తర్వాత కూడా పాత కార్మికులనే పనిలో కొనసాగించాలి. కనీస వేతనం రూ.26 వేలు కార్మికులందరికీ అమలు చేయాలి. పిఎఫ్ కటింగ్ వివరాలు తెలియపరిచే విధంగా కాంట్రాక్టర్ చర్యలు తీసుకోవాలి.

- మలక వెంకటరమణ, సిఐటియు జిల్లా కోశాధికారి

దళిత సమస్యలపై కెవిపిఎస్ పోరాటం

ప్రజాశక్తి-కాకినాడ, పిఠాపురం, తాళ్లరేవు

దళితుల సమస్యల పరిష్కారం కోసం కెవిపిఎస్ సమరశీల పోరాటాలు చేస్తోందని పలువురు అన్నారు.. సోమవారం కెవిపిఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం సుందరయ్య భవన్ వద్ద కెవిపిఎస్ జెండాను సీనియర్ దళిత నాయకుడు అయితాబత్తుల రామేశ్వరరావు ఆవిష్కరించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రామేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కెఎస్.శ్రీనివాస్ మాట్లాడారు. దళితులు ఆత్మ గౌరవంతో జీవించాలంటే, కోనేరు రంగారావు భూ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు గ్రామాల్లో 200 రోజులు పనులు కల్పించి, వేతనం రూ.600 ఇవ్వాలని, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, పోలీస్ స్టేషన్లో 41 సిఆర్‌పిసి నోటీసులు తీసుకొని దోషులను విడుదల చేసే పద్ధతిని ఆపివేయాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వత చట్టంగా, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. అంబేద్కర్ రచించిన లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, తదితర డిమాండ్లతో డిసెంబర్ 4న చలో ఢిల్లీ చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత సత్తా సీనియర్ బచ్చల కామేశ్వరరావు, నాయకులు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బుడితి సురేష్ కుమార్, ఎస్ రాజు, తదితరులు పాల్గొన్నారు. పిఠాపురం విరవ పిహెచ్‌సి కాలనీ వద్ద కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.సింహాచలం, మండల కన్వీనర్ ఎం.ఫ్రెడరిక్, నాయకులు మేడపాటి చంటిబాబు, రాగం సత్తిరాజు, కె.కుమారి, యేసుబాబు, విజయ్, నూకరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. తాళ్లరేవులో మండల అధ్యక్షుడు విప్పర్తి శ్రీనివాసరావు కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు. కో కన్వీనర్ పులపకూర గోపాలకృష్ణ, తణుకు రాంబాబు, కన్నీడి వెంకటరమణ, నేరేడుమిల్లి త్రిమూర్తులు, ఎం.సూరిబాబు, సుందరపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.


కెవిపిఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

చంద్రబాబుకు మద్దతుగా ర్యాలీలు, దీక్షలు

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌కు నిరసనగా సోమవారం జిల్లాలో పలుచోట్ల ర్యాలీలు, దీక్షలు చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ రూరల్ యువత భవిష్యత్తుకు భరోసా చంద్రబాబుతోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. కాకినాడ రూరల్ వలసపాకల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం కాలేజీ విద్యార్థులతో రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. **సామర్లకోట రూరల్** చంద్రబాబుకు మద్దతుగా గాంధీ జయంతి సందర్భంగా గాంధీబొమ్మ సెంటర్లో ఉన్న గాంధీ కాంస్య విగ్రహానికి టిడిపి నాయకులు పూల మాలలు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం నిరాహార దీక్షలు చేపట్టారు. పట్టణ పార్టీ నాయకులు అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, బలుసు వాసు, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, పైన్ని శ్రీనివాస్, తాతపూడి కృష్ణబాబు, ఎస్.రెహమాన్, గొర్తి సత్య నారాయణ, వంశీ కృష్ణ, చల్లా బుజ్జి, కుర్ర రాజు పాల్గొన్నారు. దీక్షలకు జనసేన నాయకుడు తుమ్మల రామస్వామి మద్దతు తెలిపారు.


కాకినాడ రూరల్‌లో..

పెద్దాపురం చంద్రబాబుకు అరెస్టుకు నిరసనగా టిడిపి మండల అధ్యక్షుడు కొత్తెం వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలోకొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. తుమ్మల నాని, రేలంగి బుజ్జి, కొమ్మిరెడ్డి బుజ్జి, ఎగ్గాడ శ్రీను, నల్లబాబు, ఊడి శ్రీను, నూకల మంతి తాతబాబు, పెద్దకాపు, రఘు పాల్గొన్నారు. **గండేపల్లి** రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరి దీక్షకు మద్దతుగా పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ కార్లతో భారీ ర్యాలీగా రాజమహేంద్రవరం వెళ్లారు. ఈ కార్యక్రమానికి మండలం నుండి అధిక సంఖ్యలో మహిళలు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా ఐసిడిఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి -కరప

అరట్లకట్ట అంగన్‌ఆవడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు అంగన్వాడీలు తెలిపారు. 1975 అక్టోబర్ 2న ఐసిడిఎస్ స్థాపించారని తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్ వీరవేణి మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ, పేద గర్భిణి, బాలింతలకు ఆరు నెలల నుంచి ఐదేళ్ల పిల్లల పోషణ, విద్య, సంరక్షణ తదితర అంశాలతో సేవలు లబ్ధిదారులందరికీ అందించాలనే లక్ష్యంతో ఐసిడిఎస్ ఏర్పడిందన్నారు. ఈ లక్ష్యాలకు అనుగుణంగా తమ విధులు నిర్వహిస్తున్నామని, ఈ వ్యవస్థను నిర్వీరం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. వర్కర్స్ హెల్పర్స్ చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్నామని దీనిపై సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం ఇవ్వాలన్నారు. ఐసిడిఎస్‌ను సంస్థాగతం చేయాలని, ఈ స్కీమ్‌లో పని చేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భవాని, నారాయణమ్మ, దుర్గ, మంగతాయారు, మంగ లక్ష్మి పాల్గొన్నారు.


అరట్లకట్టలో ఐసిడిఎస్ ఆవిర్భావ దినోత్సవం



పెద్దాపురంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నిరుద్యోగ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు

అక్టోబర్ 4 న సిపిఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం రాజమండ్రిలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల పోస్టులు భర్తీ చేయాలన్నారు. 40 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరపరపు శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, గరగపాటి పెంటయ్య, డి.క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు. సిపిఎం తాళ్లరేవు మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు సిఐటియు ఆఫీసు వద్ద పోస్టర్‌ను ఆవిష్కరించారు. జక్కల రమణ, చింతపల్లి భీమేశ్వరరావు, కన్నీడి వెంకటరమణ, పి.గోపాలకృష్ణ, దంగేటి శ్రీను, పితాని లోవరాజు, దంగేటి రాజు, గురు శంకర్, అత్తిలి బాబూరావు, యు.సూరిబాబు, కనకాల సత్తిబాబు, ఎన్.త్రిమూర్తులు, వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చట్టాలు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

యువత జీవితాలను నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను రూపొందించాయని న్యాయవాది యనమల రామం పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే జీవితకాలం దానికి బానిస కావడం ఖాయం అన్నారు. డబ్బుతో పాటు ఆరోగ్యం కూడా నాశనమైపోతుందని అన్నారు. గుట్కా, పాన్ పరాగ్, సిగరెట్లు, గంజాయి, కొకైన్, మద్యం వంటి మత్తు పదార్థాలను వాడటం వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని అన్నారు. నగరాలకే పరిమితమైన ఈ మాదకద్రవ్యాల వినియోగం చిన్న పట్టణాలు, పల్లెలకు విస్తరించడం ఆందోళనకరమని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా వారి నడవడికపై దృష్టి సారించాలని యనమల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ పాల్గొన్నారు.


ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు జిల్లావ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ మత సామరస్యమే మహాత్మా గాంధీకి నిజమైన నివాళి అని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు అన్నారు. సుందరయ్య భవన్‌లో గాంధీజీకి వారు ఘనంగా నివాళులర్పించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, కోశాధికారి మలకా రమణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, మధ్యాహ్న భోజన పథక కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల ఈశ్వరి పాల్గొన్నారు. ఎపి ఎన్‌జిఒ హోమ్‌లో వేపకాయల వెంకటకృష్ణ, మట్టపర్తి వెంకటేశ్వరరావు, పాలపర్తి మూర్తిబాబు, ఎస్.చంద్రబాబు, షేక్ అజీజ్, సత్తిరాజు, సుజాత పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో గాంధీ విగ్రహానికి జిల్లా రెవెన్యూ అధికారి కె.శ్రీధర్ రెడ్డి వివిధ విభాగాధిపతులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టరేట్ ఎఒ జిఎస్ఎస్.శ్రీనివాసు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్ నాయుడు, సత్యనారాయణ, మూర్తి, టి.తేజేశ్వరరావు, దివాకర్ రావు నివాళి అర్పించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో సిఇఒ అబ్బిరెడ్డి రమణారెడ్డి, ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ ఎన్‌వివి.సత్యనారాయణ నివాళులర్పించారు. కాకినాడలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పున్నంరాజు ఉమా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. పి.చిరంజీవినీ కుమారి, ముడుంబ వెంకటరాఘవానంద్, యునియన్ బ్యాంకు అధికారి సాయిమనోహర్, డివి.రంగారావు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** తిమ్మాపురం పంచాయతీ సచివాలయంలో సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగి వారిని ఘనంగా సత్కరించి, మిఠాయిలు పంచారు. ఎంపిటిసి ముద్దన వెంకటరాజు, కార్యదర్శి ప్రియాంక, నికిత, గణేష్, ఈశ్వరి, పోలిశెట్టి రమణి వీరబాబు, గంగుమళ్ల సాంబశివ, వీర్ల శ్రీను, పి.సత్యనారాయణమూర్తి, జియ్యన్న, దొరబాబు, రత్నం పాల్గొన్నారు. **ఏలేశ్వరం** ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఏలేశ్వరంలో గాంధీ విగ్రహానికి పూలమాలు నివాళులు అర్పించారు. చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, వైసిపి నాయకులు ఆలమండ చలమయ్య, శిడగం వెంకటేశ్వరరావు, తొండారపు రాంబాబు, వాగు బలరాం, దిల్బర్ హుస్సేన్ పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రాయుడు సునీత గంగాధర్, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, వైస్ ఎంపిపి ధూళిపూడి నాగేంద్రప్రసాద్, ఎంపిడిఒ ఎం.అనుపమ నివాళులర్పించారు. గాంధీ బొమ్మ సెంటర్‌లో ఉంగరాల వెంకటేశ్వరరావు, చిట్టూరి చలపతి, భూసారపు పద్మారావు, రేకాడి వెంకటేశ్వర్లు, గుత్తుల శ్రీను నివాళి అర్పించారు. **పెద్దాపురం** ఆర్‌డిఒ సీతారామారావు, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరు దొరబాబు, కమిషనర్ జె.సురేంద్ర, చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, జనసేన ఇన్‌ఛార్జి తుమ్మల బాబు, మరిడమ్మ ఆలయం ఎసి సిహెచ్.రామమోహనరావు, రాకుర్తి రాంబాబు నివాళులర్పించారు. కోర్టు కాంప్లెక్స్‌లో 7వ అదనపు జిల్లా జడ్జి జి.చంద్రమౌళీశ్వరి, జూనియర్ సివిల్ జడ్జి జి.బుల్లెమ్మ నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేదుల సుబ్రహ్మణ్యం, ఎపిపి నాగరాజు, పిపి జయరావు పాల్గొన్నారు. నవోదయ విద్యాలయలో ప్రిన్సిపల్ కె.రామిరెడ్డి నివాళులర్పించారు. **అన్నవరం** రత్నగిరి కొండపై హైకోర్టు జడ్జి జస్టిస్ గోపాలకృష్ణ, దేవస్థానం ఇఒ ఎస్.ఆజాద్ నివాళి అర్పించారు. **ప్రత్తిపాడు** కోర్టు న్యాయవాదులు కోర్టు పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి కాటం భాను, ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టంశెట్టి పుల్లయ్య, కార్యదర్శి బి.మధుబాబు, చలంకూరి రామకృష్ణ, ఆర్.వెంకట్రావు, కామేష్, పలివెల నాగేంద్ర, అశోక్, మంజూష, ప్రసన్న పాల్గొన్నారు. **సామర్లకోట** చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, కమిషనర్ జయ రామారావు, తహాశీల్దారు ఎస్.లక్ష్మీనరసికుమారి, డిటి కె.శ్రీనివాసరావు, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంపిడిఒ డి.శ్రీలలిత, జనసేన నేత తుమ్మల రామస్వామి, రైల్వే స్టేషన్‌లో మేనేజర్ ఎస్.రమేష్, పోలీస్ స్టేషన్లో సిఐ కె.దుర్గాప్రసాద్ నివాళులర్పించారు. మాధవపట్నం జమునా నగర్ కాలనీలో టి.లోవరాజు, జి.కృపానందం, అంగర గోపాలకృష్ణ నివాళులర్పించారు. **కరప** జెడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు, ఎంపిడిఒ కె.అప్పారావు, భీమ్ శంకర్, తహాశీల్దారు పొన్నమండ శ్రీనివాసరావు, కరప సర్పంచ్ సాదే ఆశాజ్యోతి కుమార్, కార్యదర్శి నాగేంద్ర కుమార్, ఎస్ఐ రామకృష్ణ, బుల్లి కృష్ణవేణి నివాళులర్పించారు. **పిఠాపురం** ఉప్పాడ బస్ స్టాండ్ సెంటర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుంచే చిన్న, కోనేటి రాజు, కె.నాగేశ్వరరావు, కె.విశ్వనాథం, కె.మణి, డి.సత్యనారాయణ, డి.గోపాలకృష్ణ, సత్తిబాబు, జి.అప్పారావు, ఎస్.శ్రీను, జిఎస్.భాస్కర్, పి.చంటి, సత్యనారాయణ, యేసు, మోహనాచార్యులు పాల్గొన్నారు. **గండేపల్లి** ఎంపిపి చలగళ్ల దొరబాబు, జెడ్‌పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు, ఎంపిడిఒ రామన్, మురారిలో సర్పంచ్ ఆనంద్, ఉపసర్పంచ్ జాస్తి వసంత్ నివాళులర్పించారు. మల్లేపల్లిలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గ్రంధి నాగ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.


అన్నవరంలో..


కాకినాడలో..

కార్టూ'నిజం'



అంటే.. ఇసుక.. మైనింగ్, కొండలు, స్థలాలు.. ఇవే కదా్సర్..?!!



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న శివన్నారాయణ, సాగర్

సురక్షితమైన తాగునీరందించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందిచేందుకు ఆర్ఒ ప్లాంట్ యజమానులు కృషి చేయాలని ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్ అన్నారు. జార్జిపేట పంచాయతీ ఎంఎల్‌కె నగర్‌లో దంగేటి సత్యనారాయణ ఏర్పాటు చేసిన ఆర్ఒ వాటర్ ప్లాంట్‌ను వారు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి నాగేశ్వరరావు, పెట్ల సూర్యనారాయణ రాజు, కుడుపూడి మల్లేష్ పాల్గొన్నారు.

మద్యం, హింస లేని సమాజం కావాలి

ప్రజాశక్తి-పిఠాపురం

మద్యం, హింస లేని సమాజం కావాలని అదే గాంధీజీ కలలు కన్నారని ప్రముఖ ఇంగ్లీష్ అధ్యాపకులు కట్టా కృష్ణారావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా జనవిజ్ఞాన వేదిక, మద్యపాన వ్యతిరేక ప్రచార కమటీ ఆధ్వర్యంలో స్థానిక సూర్యరాయ విద్యానంద గ్రంథాలయం చెలికాని భావనరావు సభాసదన్‌లో గాంధీ జయంతి ఉత్సవం నిర్వహించారు. బాపూజీ తొలుత ఉప్పాడ బస్టాండు వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సూర్యారాయ విద్యానంద గ్రంధాలయంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో కృష్ణారావు మాట్లాడుతూ మద్యం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలన్నారు. నేటి యువత విద్యార్థులు మద్యానికి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం హైస్కూల్ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించిన విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి నేత నేమిశెట్టి గంగబాబు, కె.అప్పారావు, అడ్వకేట్ భాస్కర్, సిసి ఆర్‌టి.ప్రసాద్, కరణం విశ్వనాథం, ఎంవివి.శర్మ పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నాయకులు


సాయం అందిస్తున్న గ్రామస్తులు, యువత

వీరబాబు కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -రౌతులపూడి

బలరాంపురం గ్రామానికి చెందిన దార్ల వీరబాబు కుమారుడు ఇటీవల అనారోగ్యం పాలవడంతో బలరాంపురం యువత, గ్రామస్తులు, చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో వీరబాబు కుటుంబానికి రూ.లక్ష 40 వేల సాయం అందించారు. సోమవారం సర్పంచ్ దాసరి తాతాజీ, ఎంపిటిసి సోమ రౌతు రవి, మాజీ సర్పంచ్ పైల పైడ్రాజు, ఈ సాయాన్ని అందజేశారు. మంచి కోసం బలరాంపురం అనే వాట్సాప్ గ్రూపును తయారుచేసి బాధితులకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చిన యువతను ఈ సందర్భంగా గ్రామ పెద్దలు అభినందించారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని బొబ్బిల్లంక గ్రామ శివారులో పేకాట శిబిరంపై ఎస్ఐ చిరంజీవి దాడులు నిర్వహించారు. ఎస్ఐ చిరంజీవికి అందిన సమాచారం మేరకు పేకాట శిబిరంలో ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.రెండు వేల నగదు స్వాధీనం చేసుకున్నామని, మంగళవారం వారిని కోర్టులో హాజరు పరుస్తామని ఎస్ఐ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ఉండూరులో అనుమానాస్పద స్థితిలో ఒక యువకుడు మృతి చెందాడు. మృతదేహం లభించిన తీరుని బట్టి హత్యగా భావిస్తున్నారు. మతుని కుటుంబం, స్థానిక పోలీసుల కథనం ప్రకారం.. ఉండూరు గ్రామానికి చెందిన కొత్తెం సుబ్రహ్మణ్యం (35) సోమవారం ఉదయమే ఇంటినుండి బయటకు వెళ్లాడు. అనంతరం అతడు కొద్ది సమయానికి గ్రామ పరిధిలోని ధర్మతేజా లే అవుట్ సమీపంలో శవమై కనిపించాడు. సుబ్రహ్మణ్యం నుదిటిపైన, ముఖం పైనా కనిపించిన గాయాలను బట్టి అతనిని ఎవరో హత్య చేసి ఉంటారని మృతుని తల్లి సావిత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సామర్లకోట సిఐ కె.దుర్గా ప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ప్రత్యేక డాగ్ స్క్వాడ్‌ను రప్పించి దర్యాపును ప్రారంభించారు. సుబ్రహ్మణ్యంకు వివాహం కాలేదు.

127 మద్యం సీసాల స్వాధీనం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండలంలో వివిధ గ్రామాలలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై ఎస్ఇబి అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. గాంధీ జయంతి కావడంతో ప్రభుత్వ మద్యం దుకాణాలు పూర్తిగా మూసివేశారు. ఇదే అదునుగా భావించిన బెల్ట్ షాప్ నిర్వాహకులు పెద్ద ఎత్తున మద్యం నిల్వ ఉంచారు. ఈ సందర్భంగా ఎస్ఇబి సిఐ అశోక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దాడుల్లో మొత్తం 127 వివిధ రకాల మద్యం, బీరు సీసాలు స్వాధీనం చేసుకున్నమన్నారు. ప్రత్తిపాడు, కిర్లంపూడి మండలాలలో 120 మద్యం సీసాలతో మద్ద నూకరాజును, మరో 7 సీసాలతో బొంద సత్తిబాబును అదుపులోకి తీసుకున్నట్టు ఆయనతెలిపారు.

అక్రమ మద్యం కేసులో ఇద్దరికి రిమాండ్

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని మల్లిశాలలో అక్రమంగా మద్యం అమ్ముతున్నరనే సమాచారంతో జగ్గంపేట ఎస్ఐ నాగార్జున రాజు తన సిబ్బందితో గ్రామంలో దాడులు నిర్వహించారు. మల్లిశాల గ్రామానికి చెందిన నక్కరాజు చంద్రబాబు, పాలిపురెడ్డి గంగాధరరావు వద్ద 150 మద్యం బ్యాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. వారిని సోమవారం పెద్దాపురం మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా వారికి కోర్టు రిమాండ్ విధించినట్ల ఎస్ఐ తెలిపారు.

యానాం వార్తలు



మహనీయులకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్థానిక గాంధీ పార్కు, బొటానికల్ గార్డెన్ లో ఆయన విగ్రహానికి ఇన్‌ఛార్జి పరిపాలనాధికారి ఎస్.గణేషన్, ప్రజాపనులశాఖ ఇఇ సి.ఐ.షణ్ముగం, ఎస్.ఐ.నూకరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. లాల్ బహుదూర్ శాస్త్రి, పుదుచ్చేరి మాజీ శాసనసభాపతి కామిశెట్టి ప్రసాదరావు నాయుడు జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కామరాజ్ నాడర్ వర్ధంతి సందర్భంగా ఫెర్రీ రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కామిశెట్టి జయంతి సందర్భంగా ది యానాం తెలగా (కాపు) అభ్యుదయ సంఘం ప్రతినిధులు, సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



రామన్నకోడులో భారీ అన్నదానం

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని మెట్టకూరు, రామన్నకోడులో గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు నేపథ్యంలో వరసిద్ధి వినాయక ఆలయం వద్ద భారీ అన్నదానం నిర్వహించారు. ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో పరిసర ప్రాంత నాయకులు, ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు, రామన్నకోడు యువత నియోజకవర్గ నాయకులకు ఆలయంలో కండువాలు వేయించి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. ముందుగా నాయకులకు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి వీర్రాజు, పెండెం సూర్య ప్రకాష్, చింతా శివ, కాటంశెట్టి రామ్మూర్తి, నల్లా వెంకన్న, గాజుల బాబీ, నక్కల సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

రత్నగిరిపై పురోహితులకు జరిమానా

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో పనిచేస్తున్న వ్రత పురోహితుల్లో విధులకు ఆలస్యంగా వస్తున్న సుమారు 150 మంది అన్ని తరగతుల పురోహితులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున దేవస్థానం ఎస్ ఆజాద్ మేరకు జరిమానా వేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు అంతేకాక ఇటువంటి చర్యలు పునరావతం అయితే నెలకు 5 ఆలస్యాలు ఉంటే సంబంధిత బాధ్యుని సస్పెండ్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించడంతో పురోహిత వర్గాల్లో కలకలం ఏర్పడింది.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు, నిర్వాహకులు

రోబోటిక్స్‌లో తాళ్లరేవు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తాళ్లరేవు

టెక్ సొల్యూషన్స్, ఆంధ్ర టెక్ 2023 రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పోటీల్లో త్రీడీ నిర్మాణ విభాగంలో చిట్టి ప్రో రోబోటిక్స్ విభాగంలో తాళ్లరేవు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. నామన వెంకయ్యమ్మ హైస్కూల్ విద్యార్థులు అశ్విని ప్రసాద్, బండారు వీరబాబు తయారుచేసిన చిట్టి రాష్ట్ర స్థాయిలో తీతీయ బహుమతి సాధించిందని హైస్కూల్ హెచ్‌ఎం జె.ఆశాలత తెలిపారు. త్రీడీ నిర్మాణ విభాగంలో విద్యార్థులు కె.సత్యచరణ్, జె.సాయి వీర వెంకటలక్ష్మి, బి.కీర్తి త్రీడీ నిర్మాణ విభాగంలో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి సాధించారన్నారు. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ జరిగిన ఈ పోటీల్లో విద్యార్థులకు గైడ్ టీచర్‌గా వ్యవహరించిన పుల్లటి కిషోర్‌ను హెచ్‌ఎం అభినందించారు.



గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న ఉద్యోగులు

సమస్యలపై గాంధీ విగ్రహానికి వినతి

ప్రజాశక్తి -కరప

ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ గాంధీజీ విగ్రహానికి తమ సమస్యలు పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. సోమవారం గాంధీ జయంతి పురస్కరించుకుని ఫెడరేషన్ పిలుపు మేరకు కరపలో మండల కార్యాలయ ఆవరణలో ఉన్న గాంధీజీ విగ్రహానికి సమగ్రశిక్ష ఎంప్లాయిస్ సమస్యల మీద వినతిపత్రం ఇచ్చినట్టు సిఆర్‌పిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 3 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సమగ్రశిక్ష లో పనిచేస్తున్న సిఆర్‌పిఎస్, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్, ఎంఐఎస్ కో ఆర్డినటర్స్, మెసెంజర్స్‌ను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలక రాజు, బి.శారాకుమారి, పి.సత్యనారాయణ, పి.సునీత, వై.నాగలక్ష్మి, ఎం.అనంతలక్ష్మి, బి.సుజాత, బి.రాంబాబు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలం వడ్లమూరులో జగనన్న లే అవుట్‌లో రూ.38.88 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కంటే వీర రాఘవరావు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది పరిశీలించారు. ఈ సందర్భంగా వీర రాఘవరావు మాట్లాడుతూ జగనన్న కాలనీలో ప్రజలకు సమద్ధిగా నీటిని అందించేందుకు ఈ ట్యాంకును నిర్మిస్తున్నామన్నారు. ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ వినోద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మురళిపాల్గొన్నారు.



వాటర్ ట్యాంక్ పనులు పరిశీలిస్తున్న రాఘవరావు

7న డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఈ నెల 7వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో వికాస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత తెలిపారు. ఈ మేళాకు టాటా, ఐసిఐసిఐ, ఎన్నో ఇండస్ డిగ్సన్ రిలయన్స్, అపోలో, సోలార, వంటి ప్రముఖ కంపెనీలు ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ అవకాశాన్ని ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, డిప్లమో బిటెక్ చదివిన 18-40 వయస్సు కలిగిన నిరుద్యోగులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ మేళ ద్వారా 835 మందికి ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.

మానవజాతి అభివృద్ధిలో ఆర్కిటెక్చర్ కీలక పాత్ర

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఒక దేశం యొక్క భవిష్యత్తును రూపొందించడంలో ఆర్కిటెక్చర్లు గొప్ప పాత్ర పోషిస్తారని ప్రముఖ ఆర్కిటెక్చర్ ఎంవి.శాస్త్రి పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రపంచ ఆర్కిటెక్చర్ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు 1985 నుండి అక్టోబర్ మొదటి సోమవారం ప్రపంచ ఆర్కిటెక్చర్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఆర్కిటెక్చర్ అనేది భవనాలు, ప్రాజెక్టుల నిర్మాణాలే కాక మానవ జీవితంలోని ప్రతి అంశంతో ముడిపడి ఉంటుందని అన్నారు. అందమైన భవనాలు రూపొందించడంలో ఆర్కిటెక్చర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని శాస్త్రి తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంవి.శాస్త్రిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు, రాఘవరావు, ఎం..ప్రసూన, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మల్లిబాబుకు ఎంపీ గీత పరామర్శ

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

వాకతిప్పలో ఐదు రోజుల క్రిందట గ్యాస్ సిలిండర్ పేలి వైస్ సర్పంచ్ మామిడి మల్లిబాబు కుమారుడు చినబాబు, మనవరాలు శ్రావణి మరణించిన నేపథ్యంలో సోమవారం కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వపరంగా రావలసిన సహకారాన్ని అధికారులతో మాట్లాడి అందిస్తామని హామీ ఇచ్చారు ఆమె వెంట వైసిపి నాయకులు రావు చిన్నారావు, వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు, మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, సర్పంచ్ పాలని దొరబాబు, కర్రి చిన్నారావ్, సానా నాగు, బోర రమణారెడ్డి తదితరులు ఉన్నారు.



మృతులకు నివాళులర్పిస్తున్న ఎంపీ గీత విశ్వనాథ్

ఆదిత్య విద్యార్థికి ప్లేస్‌మెంట్

గండేపల్లి : సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ ఫైనల్ ఇయర్ ఐటి విద్యార్థి పడాల కృష్ణారెడ్డి తొలి అంతర్జాతీయ ప్లేస్‌మెంట్ బిఇఎల్‌సి జపాన్‌లో రూ.28.95 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగం పొందినట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. అత్యుత్తమ ప్యాకేజీతో ఉద్యోగం సాధించిన కృష్ణారెడ్డిని చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, విభాగాధిపతి డాక్టర్ ఎంవి.రాజేష్, టెక్నికల్ హబ్ సిఇఒ బాబ్జీ నీలం అభినందించారు.

ఎస్ఐగా సతీష్ బాబు

సామర్లకోట రూరల్ : సామర్లకోట నూతన ఎస్ఐగా సతీష్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా సతీష్ బాబు సర్పవరం పోలీస్ స్టేషన్ నుంచి సామర్లకోట పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఇక్కడ పని చేసిన సునీత విఆర్‌కు వెళ్లారు.